
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
03.12.2025
Follow :

# అభివృద్ధికి ఆకర్షితులై భారీ చేరికలు

## హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు



**వీణవంక డిసెంబర్ 2(జనంసాక్షి)**
వీణవంక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మంగళవారం కనపర్తి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నుండి అల్లపు రెడ్డి పద్మ శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి,అల్లపురెడ్డి సమ్మిరెడ్డి లతో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో వీణవంక మండలంలోని కనపర్తి గ్రామం నుండి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరి కనపర్తి గ్రామస్తులు వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పార్టీ బలోపేతానికి రానున్న స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ లో చేరినవారు.ఈ కార్యక్రమంలో పొన్నగంటి మల్లయ్య,మాజీ సర్పంచ్ రమేష్,కనపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి,కనపర్తి గ్రామం కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పగలే వెన్నెల..

- విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం
- పట్టపగలైనా వెలుతూనే ఉన్న వీధి దీపాలు




విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి.దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుం దన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్య లను విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి.పగలు,రాత్రి తేడా లేకుండా వెలుగు తుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృధా అవుతున్నది.ఫలితంగా విద్యుత్ శాఖ గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ప్రత్యేక లైన్ లు ఆన్ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ను అందించడానికి వేల కోట్ల వెచ్చిస్తున్నా విద్యుత్‌ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ ఆదాయం,జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రి పూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి. కానీ అలా జరగడం లేదు. దీంతో గ్రామ పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పా టుచేసి ఆన్ఆఫ్ స్విచ్‌లను ప్రజలు కోరుతున్నారు. - ముత్తారం (జనంసాక్షి)

# జర్నలిస్టుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి

## మండల అధ్యక్షుడు అంజయ్య


**రుద్రంగి డిసెంబర్ 2 (జనంసాక్షి):**
జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను టీయూడబ్ల్యూజే రుద్రంగి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నంద్యాడపు అంజయ్య జిల్లా సంయుక్త కార్యదర్శి ఎలిగేటి సూర్య కిరణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు కూర్మాచలం సత్యనారాయణ,రుద్రంగి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు బింగిశెట్టి వెంకటేష్,ఆకుల గంగాధర్,సుడిగేపు పర్ష రాములు,తుమ్మనపల్లి శ్రీనివాస్,ఎలిగేటి ప్రదీప్,పోగుల మోహన్ తో కలిసి మంగళవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నంద్యాల అంజయ్య మాట్లాడుతూ... జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని,ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని,అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర, జాతీయ, జిల్లా, మండల నాయకులు తోడ్పడాలని, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఎన్నికల సాధారణ పరిశీలకుల విస్తృత తనిఖీలు

**నిజామాబాద్ బ్యూరో(జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు జీవీ.శ్యాంప్రసాద్ లాల్ మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పని తీరును, నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఇందల్వాయి మండలంలో ఎఫ్.ఎస్.టీ బృందాలు చేపడుతున్న తనిఖీలను గమనించి, పలు సూచనలు చేశారు. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉన్నందున గట్టి నిఘా కొనసాగిస్తూ, పకడ్బందీగా సోదాలు జరపాలని అన్నారు. అనంతరం టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేశారు. ఇప్పటివరకు సోదాలలో పట్టుబడిన లిక్కర్ నిల్వల గురించి వివరాలను అడిగి తెలుసుకుని, రిజిస్టర్లు పరిశీలించారు. అక్కడి నుండి ఇందల్వాయి ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. సజావుగా పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉందా అని పక్కాగా పరిశీలన చేసుకోవాలని సూచించారు. సిరికొండ మండలం పెద్ద వాల్గోట్, ఇందల్వాయి మండలం తిర్మన్ పల్లి, డిచ్పల్లి మండలం నడిపల్లి, ధర్పల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలను సందర్శించి నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను నిర్వహిస్తున్నారా అని పరిశీలన జరిపారు.





# మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య భద్రత

## మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్,డిసెంబర్ 02(జనంసాక్షి) : మున్సిపల్ కార్మికుల భద్రత కోసం వివిధ ప్రభుత్వ బీమా పాలసీల ద్వారా భద్రత కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వం ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా అందించే వివిధ పాలసీల పై కార్మికులకు పెద్దపల్లి పోస్టల్ బ్రాంచ్ మేనేజర్ పి మోహన్ సాయి తో కలిసి అవగాహన కల్పించారు. ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ల ద్వారా మూడు స్కీముల ను కల్పించిందని 549 రూపాయలతో పాలసీ పొందితే యాక్సిడెంట్ డెత్ తో పాటు శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి పది లక్షలు ప్రమాద బీమా కల్పిస్తుందని కాళ్లు చేతులు కోల్పోయిన వారికి సైతం 10000 రూపాయలు అందించడంతో పాటు వైద్య ఖర్చులకు 60 వేల రూపాయలను అందిస్తుందని బాధితుల కుటుంబంలోని ఇద్దరూ పిల్లల చదువుల ఖర్చులకు లక్ష రూపాయలు అందిస్తుందని రవాణా సౌకర్యం చార్జీలను 60 వేల రూపాయలు అందించడంతోపాటు అంత్యక్రియలకు సైతం డబ్బులను అందించే సదుపాయం కల్పించిందని తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన ద్వారా 436 రూపాయలు

మిగతా 2లో..

# ఆర్మూర్ నూతన మున్సిపల్ కమిషనర్‌గా రవిబాబు

ఆర్మూర్,డిసెంబర్ 2(జనంసాక్షి):ఆర్మూర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా రవిబాబు మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు.నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ ఇది వరకు ఆయన విధులను నిర్వర్తించారు. అందరి సహకారంతో ఆర్మూర్ మున్సిపాలిటీని అభివృద్ధి దిశలో తీసుకెళ్తానని చెప్పారు.ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.






## విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం

**ముస్తాబాద్ డిసెంబర్ 2(జనంసాక్షి)**

సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళల భద్రత కోసమే షీ టీంలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని షీ టీం సభ్యులు తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సూచనల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతిరోజూ విద్యాసంస్థలు,మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలభాగంగా ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రభుత్వ పాఠశాల లను షీ టీం బృందం సందర్శించారు. విద్యార్థుల కు అవగాహనా కల్పించారు. విద్యార్థులను ఎవరైనా లైంగిక వేధింపులకు గురైతే వెంటనే షీ టీం నెంబర్ 8712656425 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. లోన్ యాప్‌లు, మొబైల్ ఫోన్లలో వచ్చే ఫేక్ కాల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అన్నారు గత నెలలో జిల్లాలో వేధింపులకు పాల్పడిన వారిపై రెండు ఎఫ్ ఐర్ కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. సోషల్ మీడియా లో అపరచిత వ్యక్తులకు స్పందించకూడదని గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్

**బోయినపల్లి ఏఎంసీలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన**

బోయినపల్లి, డిసెంబర్ 02 (జనం సాక్షి)గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. బోయినపల్లి లోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. బోయినపల్లి జడ్పీ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి, చేయాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీఓ కు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మేర లారీలు అందుబాటులో ఉండాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని ఏఎంసీ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం, తూకం తనిఖీ చేశారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన టార్పాలిన్, వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే సమీప రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్. జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి సర్పంచ్ అభ్యర్థుల,నామినేషన్లు





సుల్తానాబాద్,డిసెంబర్ 02(జనంసాక్షి) : నేటి నుండి మండలంలోని 27 గ్రామ పంచాయతీ ల సర్పంచ్ అభ్యర్థులకు నామినేషన్లు స్వీకరించనున్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బండారి రమేష్, లావణ్య, సుద్దాల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కడారి అశోక్ రావు తో పాటు పలువురు నామినేషన్లు వేయనున్నారు. ఎట్టకేలకు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు ప్రభుత్వం సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. కాంగ్రెస్, బి ఆర్ఎస్, బిజెపి తో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు వేయనుండడంతో, మండలంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇప్పటికే తమ అనుయాయులతో కలిసి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ల అనంతరం ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కనుంది. సంబంధిత అధికారులు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయగా, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలోని ఎస్సై చంద్రకుమార్ పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పలు పార్టీల నేతలు తమ అభ్యర్థులను నిర్ణయించుకొని ఎన్నికలకు వెళ్ళనున్నారు. ఏదేమైనా రెండు సంవత్సరాల తర్వాత గ్రామపంచాయతీ సర్పంచులకు ఎన్నికలు నిర్వహించ నుండడంతో అభ్యర్థుల్లో పోటాపోటీ నెలకొని ఉధృతంగా ప్రచారం చేసే అవకాశాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో ఎలాంటి అవకతవకతలు జరగకుండా పలు చర్యలు చేపట్టనున్నారు.

## ఇంచార్జ్ తహసిల్దారుగా గిరి



**సుల్తానాబాద్,డిసెంబర్ 02(జనంసాక్షి) :** మండల ఇంచార్జ్ తాసిల్దార్ గా సిరిపురం గిరి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో విధులు నిర్వహించిన తహసిల్దార్ బషీరుద్దీన్ సెలవులపై వెళ్లడంతో స్థానికంగా విధులు నిర్వహిస్తున్న అన్నపురెడ్డి రాకేష్ కు అదనపు తాసిల్దార్ గా బాధ్యతలు అప్పగించగా రాకేష్ సైతం సెలవుల పై వెళ్లడంతో ఎలిగేడు మండల కేంద్రంలో నాయబ్ తాసిల్దారు గా బాధ్యతలు నిర్వహిస్తున్న గిరి కి సుల్తానాబాద్ ఇన్చార్జ్ తహసీల్దారు గా జిల్లా కలెక్టర్ బాధ్యతలు అప్పగించడంతో తాసిల్ కార్యంలో బాధ్యతలు స్వీకరించ గా సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి స్వాగతించారు.

## ఇన్చార్జి తహసిల్దార్ గిరిని సన్మానించిన దళిత సంఘాల నేతలు

**సుల్తానాబాద్,డిసెంబర్ 02(జనంసాక్షి) :** సుల్తానాబాద్ నూతన ఇన్చార్జి తహసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన గిరిని మంగళవారం దళిత సంఘాల నేతలు మాజీ ఎంపీటీసీ సభ్యులు సంకనపల్లి లక్ష్మణ్, జిల్లా జిల్లా మాదిగ హక్కుల దండోరా అధ్యక్షులు చిలుక రాజేశం, ధర్మ సమాజ్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఆషాదం ముఖేష్ తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.



# వైద్య సిబ్బందికి జాతీయ కార్యక్రమాలపై అవగాహన

**సుల్తానాబాద్,డిసెంబర్ 02(జనంసాక్షి) :** మంగళవారం మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ ,గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం గర్రెపల్లి, కొలనూర్, ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలకు ఒక పి.ఎచ్.సి. తరువాత ఒక పి.ఎచ్. సి. కి సమీక్ష సమావేశం, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పురోగతి పై నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ ఈ నెల థీమ్ "అప్పుడే పుట్టిన బిడ్డ సంరక్షణ అవసరాన్ని తెలియజేయడం" పై ఆశలకు వివరణాత్మక అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే లేదా కనీసం ఒక గంటలోపు ముర్రు పాలు పట్టించడం, కంగారు విధానంలో శిశువును వెచ్చగా ఉంచడం, అవసరమైన వ్యాధి నిరోధక టీకాలు వేయించడం, అలాగే ప్రమాద సూచనలు, లక్షణాలపై తల్లులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు.గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచిస్తూ, తొలి రెండు ఆరోగ్య పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లలో, మూడవ నాల్గవ పరీక్షలను సుల్తానాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రము లో నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల కోసం గర్భిణీల తరలింపునకు 102 ప్రభుత్వ వాహన సేవలను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల వారీగా జ్వరాల సర్వే నిర్వహించాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని సూచించారు.



తగ్గని దగ్గు, జ్వరం లేదా బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారిని వెంటనే స్పూటం పరీక్షలకు పంపించి, క్షయవ్యాధి నిర్ధారణ చేయాలని పేర్కొన్నారు.చిన్నపిల్లలకు డ్యూ లిస్టు ప్రకారం 100% వ్యాధినిరోధక టీకాలు వేయాలని, ఎవరూ వ్యాక్సిన్ డ్యూ లేకుండా చూడాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలనను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్. రాజమౌళి,డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె వి సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్, జిల్లా డేటా మేనేజర్ మహేందర్, డి.పి.ఎం. ఓ. దేవి సింగ్, డి.పి.సి.తీట్ల రాజేశం, సంబధిత ఆరోగ్య కేంద్రం ల వైద్య అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్‌లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య భద్రత

చెల్లిస్తే ఏలాంటి మృతి చెందిన వారి కైనా రెండు లక్షల రూపాయలు అందిస్తుందని కేవలం ఒక్క వారం రోజుల్లోనే డబ్బు చేతికి అందేలా ఈ పాలసీ ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా 20 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షలు వర్తిస్తాయని పేర్కొన్నారు. కార్మికులకు 549 రూపాయల పాలసీని మున్సిపల్ చెల్లిస్తుందని కార్మికులు 460 రూపాయలు చెల్లించి ఇతర పాలసీలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ ఏ ఈ రాజ్ కుమార్ సిబ్బంది కార్మికులు పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నామినేషన్‌లో అన్ని వివరాలు పొందుపరచాలి

**ఎంపీడీవో దివ్యదర్శనరావు**



**సుల్తానాబాద్,డిసెంబర్ 02(జనంసాక్షి) :** గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ ప్రక్రియలో నామినేషన్ పత్రంతోపాటు స్వీయ ప్రకటన పత్రం ఉంటుందని,ఫిల్ అప్ చేసి అందజేయాలని ఎంపీడీవో దివ్యదర్శనరావు సూచించారు. దీనికి సంబంధించి ఎలాంటి నోటరీ చేయవలసిన అవసరం లేదన్నారు. ఇట్టి విషయాన్ని సర్పంచ్ వార్డ్ మెంబర్ అభ్యర్థులందరూ గమనించాలని, ఏవైనా అనుమానాలు ఉంటే మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కానీ క్లస్టర్ లో ఉండే హెల్ప్ డెస్క్ లో సంప్రదించాలని ఎంపీడీవో దివ్యదర్శనం రావు కోరారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**టీయూడబ్ల్యూజే మహాధర్నా కరపత్రం ఆవిష్కరణ.**

**వేములవాడ, డిసెంబర్ 2(జనంసాక్షి)**

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను వేములవాడ పట్టణంలో మంగళవారం టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్,రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రేగుల దేవేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ రాపల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ దూలం సంపత్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్, ఉల్లెందుల మల్లేశం, సయ్యద్ పాష, జర్నలిస్టులు గడిల ప్రవీణ్ కుమార్, ఏం. ఏ కలీం పాషా, గంప మహేష్, తోట అనిల్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దండి సంతోష్ కుమార్ మాట్లాడుతూ. జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర, జాతీయ, జిల్లా, మండల నాయకులు తోడ్పడాలని, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# తండ్రి బాటలో తనయుడు


**సర్పంచ్ పోరులో దూసుకెళుతున్న గోపిడి శ్రీనివాస్ రెడ్డి**

**ప్రజలే నా బలం ప్రజల సేవే నా లక్ష్యం.**



**మల్లాపూర్ డిసెంబర్ 2, జనంసాక్షి:** తండ్రి బాటలో తనయుడు మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ కి స్థానిక సంస్థల ఎన్నికలు సర్పంచి అభ్యర్థిగా గోపిడి శ్రీనివాస్ రెడ్డి ప్రజల మధ్యలో ఆధార ఆధార అభిమానులతో ప్రజలే నా బలం ప్రజల సేవే నా లక్ష్యం అంటూప్రచారంలో దూసుకెళు_న్నారు.తన తండ్రి గోపిడి రాజారెడ్డి ఐదు సంవత్సరాల సర్పంచిగా ఎన్నో సేవలు చేసి తండ్రికి తగ్గట్టు తనయుడుగా అంటూ ఓటరు లతో ఆధార అభిమానాలు పొందుతున్నారు నీవే మా నాయకుడు అని అభినందనలు తెలుపుతున్నారు. శ్రీనివాస్ రెడ్డి గత మూడు నాలుగు సంవత్సరాల నుండి ఎన్నో సామాజిక సేవలను చేసి గ్రామంలో ముఖ్య నేతగా పేరుపొందారు.

# డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓని సన్మానించిన అంబేద్కర్ యూత్



కమ్మర్పల్లిడిసెంబరు(జనంసాక్షి)జక్రాన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎన్.రవీందర్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ గా పదోన్నతి పొంది పదవి బాధ్యతలు మంగళవారం రోజున స్వీకరించిన సందర్భంలో డాక్టర్ ఎన్.రవీందర్ ను ఆయన కార్యాలయంలో కమ్మర్ పల్లి మండల అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మరిని ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల అంబెడ్కర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు దాసరి రాకేష్,వినయ్,ఆంజనే యులు,అనిల్,అమర్,చందు,శ్రవణ్ ,నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయినపల్లి మోడల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ**



**బోయినపల్లి, డిసెంబర్ 02 (జనంసాక్షి)** ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి మోడల్ స్కూల్ లో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, విద్యాలయం ఆవరణ, మధ్యాహ్న భోజనం మెనూ, తయారీని పరిశీలించారు.మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. 7 వ తరగతి గదిలో ఇంగ్లీష్ పాఠం కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి రోజూ స్కూల్ కు రావాలని విద్యార్థులకు సూచించారు. సిలబస్ ఫిబ్రవరిలో పూర్తి చేయాలని, వార్షిక పరీక్షలకు సాధన చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులందరూ అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడేలా సిద్ధం కావాలని సూచించారు.

# రాష్ట్రం..రామగుండంలో కమీషన్ల పాలన..

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..**



గోదావరిఖని, జనంసాక్షి : రాష్ట్రం..రామగుండంలో కమీషన్ల పాలన నడుస్తోందని..ప్రశ్నించిన ప్రతిపక్షాలను బద్నాం చేసే కుట్రలు చేస్తున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు.గోదావరిఖని ప్రెస్క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అసెంబ్లీ మాట్లాడుతూ ఇకపై థర్మల్ పవర్ప్లాంట్ పెట్టం,గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు నెలకొల్పుతామని చెప్పారని సిఎం మాట్లాడిన విషయంపై మాజీ మంత్రి హరీష్రావు మాట్లాడితే రామగుండంలో హరీశ్రావు పవర్ప్లాంట్ వద్దంటున్నారని అబద్ధపు మాటలు చెబుతూ దిష్టి బొమ్మ దగ్ధం చేస్తారా అని అగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరిష్రావు అడిగిన వాటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అంతేకానీ రూపాయికి పావలా కూడా పలుకని నాయకులు మాజీ మంత్రిపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడతారా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు.ఎన్టీపీసీ యాజమాన్యం ఒక యూనిట్ కు 4 రూపాయల 70 పైసలకే ఇవ్వడానికి సిద్ధంగా ఉండగా, మంత్రివర్గ కేబినెట్ ఇచ్చిన డి.పి.ఆర్ 10,800 కోట్ల ప్రకారం యూనిట్కు 7రూపాయల 40 పైసలు పడుతుందని అలాంటప్పుడు కమిషన్ల కోసమేనా థర్మల్ పవర్ ప్లాంట్లు అని మాజీ మంత్రి హరీష్రావు ప్రశ్నించడం జరిగిందన్నారు.పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి కోసం బీఆర్ఎస్ పార్టీపై అబద్ధపు ప్రచారం చేయడం మానుకోవాలని హితవుపలికారు. కాంగ్రెస్ పాలనలో అంతా మోసమేనని,ఆరు గ్యారంటీలను అటకెక్కించారని,42 శాతం బీసీ రిజర్వేషన్లు అంటూ బిల్లు పెట్టీ,ఆర్డినెన్స్ తీసుకువచ్చి తీరా సర్పంచ్ ఎన్నికల్లో 17శాతమే ఇచ్చారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రతిపక్షాలు ధర్నాలు చేస్తే కేసులు పెట్టే పోలీసులు, అధికార పార్టీ నాయకులు మాజీ మంత్రి దిష్టి బొమ్మ దగ్ధం చేస్తే ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఇసుక అమ్ముకొని బతుకడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.కూల్చివేతలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నరన్నారు.ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌసిక హరి,గోపు ఐలయ్యయాదవ్,బాదే అంజలి,గాధం విజయ, కల్వచర్ల కృష్ణవేణి, కవితాసరోజినీ,నూతి తిరుపతి,నారాయణదాసు మారుతి బుర్రి వెంకటేష్, సట్టు శ్రీనివాస్, కోడి రామకృష్ణ, కిరణ్ జీ, జక్కుల తిరుపతి, నిమ్మరాజుల సాగర్ తిమోతి, గుంపుల లక్ష్మి, గుర్రం పద్మ, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

- **ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..**
- **ఎన్నికల నామినేషన్ సెంటర్లను సందర్శించిన కరీంనగర్ సీపీ గౌస్ ఆలం..**

**చిగురుమామిడి డిసెంబర్3(జనంసాక్షి):** గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు సుందరగిరి,బొమ్మనపల్లి గ్రామ పంచాయతీల వద్ద జరుగుతున్న ఎన్నికల నామినేషన్ సెంటర్లను, పోలింగ్ బూత్ లను కరీంనగర్ సీపీ సందర్శించారు.ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ప్రతి కదలికపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలన్నారు.గ్రామాల్లో ఎలాంటి అలజడులు లేకుండా పోలీసులు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకునే వారికి స్వేచ్ఛ కల్పించాలన్నారు. శాంతి భద్రతల విషయంలో మండల పరిస్థితిపై ఎస్సైని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్,చిగురుమామిడి ఎస్సై రేణికుంట సాయికృష్ణ,తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ




**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 02 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని టీకారం తాండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయుని తరగతి బోధనను పరిశీలించారు. విద్యార్థుల నైపుణ్యాలను, సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో కన్నా విద్యార్థుల సంఖ్య పెరగడం, తరగతి గదులకు పెయింటింగ్ వేయించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలో ట్రినిటీ విద్యార్థుల ఉత్తమప్రతిభ

**అభినందించిన విద్యా సంస్థల చైర్మన్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి**

పెద్దపల్లి,డిసెంబర్ 05(జనంసాక్షి) : ఇటీవల తెలంగాణ సాఫ్ట్బాల్ సీనియర్ అసోసియేషన్ మీట్ నవంబర్ 28,29,30 అదిలాబాద్‌లో ఇచ్చోడలో జరిగిన ఆటలో పెద్దపల్లి డిస్ట్రిక్ట్ తరుపున అడి అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని పెద్దపల్లి సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ బసబోయిన వాసుదేవ్ ఎంపిక చేసినారు.వారు..కౌశిక్,అక్షయ్ కీర్తన్, సాయిరాం,సాత్విక్,శ్రీనాకుల్,శ్రీరామ్,రాజు కుమార్,నితీష్ వర్మ హర్తిక్,విష్ణు వర్ధన్,సంకేత్,హర్షవర్ధన్, అవినాష్, రాంచరణ్,వీరిని ట్రినిట్ విద్యాసంస్థలు చైర్మన్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ సబర్ ముఖర్జీ,వైస్ ప్రిన్సిపాల్ రాహుల్ పర్మర్, పిటీలు అజయ్ ,మౌనిక మరియు ఉపాధ్యాలు అభినందించారు.




## కంప్యూటర్స్ సరఫరాకు దరఖాస్తు సమర్పించాలి

**- జిల్లా (ఇంచార్జ్) విద్యాశాఖ అధికారి శారద**

పెద్దపల్లి,డిసెంబర్ 01(జనంసాక్షి) : డిసెంబర్ 4 లోగా 35 కంప్యూటర్స్ సరఫరా కు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలని (ఇంచార్జ్) జిల్లా విద్యాశాఖ అధికారి శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు 35 కంప్యూటర్ సరఫరా కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని , ఆసక్తి గలవారు డిసెంబర్ 4 లోగా దరఖాస్తులు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు సిహెచ్ మల్లేష్ గౌడ్ సెక్టోరల్ అధికారి 9959262737 నెంబర్ నందు సంప్రదించాలని (ఇంచార్జ్) జిల్లా విద్యాశాఖ అధికారి శారద ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉత్తమ సేవా/ప్రతిభ అవార్డుల దరఖాస్తుల స్వీకరణ రద్దు

పెద్దపల్లి,డిసెంబర్ 02(జనంసాక్షి) : ఉత్తమ సేవా/ప్రతిభ కనబరిచిన క్రైస్తవ వ్యక్తులు లేదా సంస్థలు అవార్డుల దరఖాస్తులు స్వీకరణ రద్దు చేస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి పి.నరేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియ మావళి అమలులో ఉన్నందున, తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు ప్రక్రియ నిలిపివేశామని,అధికారిక స్పష్టత వచ్చిన తర్వాత తదుపరి సూచనలు జారీ చేయబడతాయి అని తెలిపారు.

# బీజేపీ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

రుద్రంగి డిసెంబర్ 2 (జనంసాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం దేగావత్ తండా (ఉమ్మడి మానాల పరిధిలో) బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కునసోత్ బీరయ్య,గుగులోత్ బాలు,బిక్యా,రాజు, లక్కతిరుపతి ,భీమ,గజన్ లాల్,ప్రభాస్,పవన్,తిరుపతి,విజయ్ లతో పాటు సుమారు 30 మంది మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.ఉమ్మడి మానాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురుదాస్ తదితరులు ఉన్నారు.





# 'మహిళలకు స్వయం ఉపాధి'

## న్యాక్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేత

బిఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డా.బి.నరేందర్ రావు.

**కరీంనగర్, డిసెంబర్ 02 (జనంసాక్షి) :**

మంగళవారం కరీంనగర్ కార్యాలయంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళా శక్తిని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా డాక్టర్ బి ఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ పనిచేస్తుందని డా.బి.నరేందర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా బి ఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బండారి నరేందర్ రావు మాట్లాడుతూ... న్యాక్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుశిక్షణ నెల రోజుల పాటు పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశామని తెలిపారు. అనంతరం 4వ బ్యాచ్ ప్రారంభం చేశామని ఈ శిక్షణ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని, మహిళలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, డా. శ్రీధర్, డా. అలీమ్, న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేశ్, న్యాక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2న పచ్చటి భవిష్యత్తు కోసం సుస్థిర జీవనశైలి..



**గోదావరిఖని, జనంసాక్షి :**

జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా పోల్యుషన్ కంట్రోల్ బోర్డు అద్వర్యంలో ఆర్జీ-1 జీఎం కార్యాలయ యస్.ఓ.టు. జియం చంద్రశేఖర్ అధికారులతో కలిసి జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం వాల్ పోస్టర్ మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యస్ఓటు జియం తెలియజేస్తూ ప్రతి సంవత్సరము డిసెంబర్ 2న జాతీయ కాలుష్య నివారణ దినోత్సవంగా జరుపుకుంటామని కాలుష్క నివారణ..నియంత్రణకు సంబంధించి అవగాహన పెంచడానికి కేటాయించబడింది.ఇది 1984 డిసెంబర్ 2-3న చోటు చేసుకున్న భోపాల్ గ్యాస్ దుర్ఘటనకు గుర్తుగా జరుపుతున్నారని ప్రపంచంలో జరిగిన అత్యంత మహాపారిశ్రామిక విపత్తుల్లో ఒకటి మధ్యప్రదేశ్ లోని భోపాల్లో ఒక పురుగుమందుల పరిశ్రమ నుంచి మేతిల్ ఆయసో సియానెట్ గ్యాస్ లీకేజీతో ఈ విపత్తు సంభవించింది.ఈ సంఘటన పారిశ్రామిక కాలుష్యాన్ని అరికట్టేందుకు సక్రమమైన భద్రతా చర్యలు, నియంత్రణలు అవసరమని పాఠం చెప్పిందని తెలిపారు.దీనిపై మార్గదర్శక సూత్రాలు పెర్కొనడం జరిగినది.'అవగాహన సృష్టించడం'కాలుష్యం కారణాలు, దుష్ప్రభావాలు గురించి ప్రజలకి విద్యను అందించడం.'సుస్థిర ఆచరణల పెంపకం: వ్యక్తులు, పరిశ్రమలు, ప్రభుత్వం పర్యావరణ ఆచరణలను అవలంబించేందుకు ప్రోత్సహించడం.'కాలుష్కాన్ని తగ్గించడం..పర్యావరణ రక్షణ కోసం కాలుష్కాన్ని తగ్గించే చర్యలను చేపట్టడం.'వాయు కాలుష్యం..పరిశ్రమలు, వాహనాలు, ఇతర వనరుల కారణంగా వెలువడే కాలుష్కాన్ని తగ్గించడం.జల కాలుష్యం.సమగ్ర ప్రయత్నాలు పెద్ద మార్పులు తీసుకువస్తాయి.కాలుష్కాన్ని తగ్గించి మన పర్యావరణాన్ని రక్షిద్దాం. ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం చంద్రశ్రేఖర్, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు జే.వి.యస్ చంద్రశ్రేఖర్, డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పివోలు శ్రావణ్ కుమార్,హన్మంతరావు,ఫిరోజ్ఖాన్,పర్యవరణ పరిరక్షణ అధికారి వేణు,ఎస్టేట్ అండ్ ఎస్టేట్ అధికారి నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోదరుడి హత్య .. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఘోరం!

- రోడ్డు ప్రమాదంలా చిత్రీకరించేందుకు యత్నం
- ముగ్గురు నిందితుల అరెస్ట్
- కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 02(జనంసాక్షి):** ఆర్థిక ఇబ్బందుల ఊబిలో కూరుకుపోయిన ఓ వ్యక్తి, ఏకంగా తన అన్ననే అత్యంత కిరాతకంగా హత్య చేసి, దాన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి, పెద్ద మొత్తంలో ఇన్సూరెన్స్ డబ్బులు కొట్టేయాలని పన్నిన కుట్రను కరీంనగర్ జిల్లా పోలీసులు ఛేదించారు. రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ కేసులో, ప్రధాన నిందితుడితో సహా ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**రూ. 1.50 కోట్ల అప్పులు, రూ. 4.14 కోట్ల ఇన్సూరెన్స్..**

రామడుగు గ్రామానికి చెందిన మామిడి నరేష్ (30) వ్యాపారాల్లో, ముఖ్యంగా షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి సుమారు రూ. 25 లక్షలు నష్టపోయాడు. టిప్పర్ వాహనాల ఈఎంఐ లు సహా మొత్తంగా రూ. 1.50 కోట్ల అప్పుల్లో చిక్కుకున్నాడు. ఈ అప్పుల నుంచి బయటపడేందుకు నరేష్ దుర్మార్గమైన ప్లాన్ చేశాడు. నరేష్ తన అన్న, మానసిక పరిపక్వత లేని మామిడి వెంకటేష్ (37) పేరుపై ఏకంగా రూ. 4 కోట్ల 14 లక్షల విలువైన పలు ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నాడు. ఇందులో ఐసీఐసీఐ, ఆదిత్య బిర్లా, టాటా ఏఐజీ, ఎస్‌బీఐ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ వంటి సంస్థల నుంచి ఒక్కొక్కటి కోటికి పైగా విలువైన పాలసీలు ఉన్నాయి. దీంతో పాటు, అన్న పేరుపై రూ. 20 లక్షల గోల్డ్ లోన్ కూడా తీసుకున్నాడు. వెంకటేష్ చనిపోతే ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయి, లోన్ మాఫీ అవుతుంది అనే దురుద్దేశంతో ఈ ఘాతుకానికి తెగబడ్డాడు.

**ప్లాన్ అమలు .. టిప్పర్‌తో హత్య..**

ఈ కుట్రలో తన స్నేహితుడు నముండ్ల రాకేశ్ (28) సహాయం చేసిన వ్యక్తి , టిప్పర్ డ్రైవర్ మునిగాల ప్రదీప్ (29)ను భాగం చేశాడు. ఈ ప్లాన్‌కు సంబంధించిన చర్చల వీడియోను రాకేశ్ తన ఫోన్‌లో భద్రపరిచాడు. ఈ నెల 29 రాత్రి, ప్లాన్ ప్రకారం డ్రైవర్ ప్రదీప్ టిప్పర్ (టిఎస్-02- యుడి-6261)ను మట్టి లోడ్‌తో రామడుగు శివారులోని భారత్ పెట్రోల్ పంప్ వద్దకు తీసుకొచ్చి, ముందుగా అనుకున్నట్లుగా, బ్రేక్ డౌన్ అయినట్లు నటించి, నరేష్‌కు ఫోన్ చేశాడు. ?నరేష్ తన అల్లుడు సాయి ద్వారా వెంకటేష్‌ను జాకీ ఇచ్చి టిప్పర్ వద్దకు "జాకీ పెట్టాలి" అనే సాకుతో పంపాడు. ?నరేష్ అక్కడికి చేరుకున్నాక, టిప్పర్ స్టార్ట్ చేసి ఉంచి, జాకీని టైర్ కింద పెట్టి తిప్పమని తన అన్న వెంకటేష్‌కు చెప్పాడు. వెంకటేష్ సెల్ ఫోన్ లైట్ పెట్టుకొని జాకీ తిప్పుతుండగా, నరేష్ స్వయంగా టిప్పర్‌ను నడిపి, జాకీ తిప్పుతున్న అన్న వెంకటేష్ పైకి ఎక్కించాడు. దీంతో వెంకటేష్ అక్కడికక్కడే మరణించాడు. డ్రైవర్ ప్రదీప్‌ను పారిపోవాలని చెప్పి, నరేష్ దీన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు.




**అల్లుడి సాక్ష్యంతో ఛేదన..**

వెంకటేష్ మృతిపై నరేష్ , కుటుంబ సభ్యులకు, పోలీసులకు డ్రైవర్ యాక్సిడెంట్ చేశాడని చెప్పగా, నరేష్ అల్లుడు సాయి టిప్పర్‌ను నడిపింది నరేషే అని తన తండ్రి మామిడి నర్సయ్యకు చెప్పాడు. దీంతో నర్సయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేశారు. ?మృతదేహ పంచనామా, స్థల పరిశీలన, సాక్ష్యాల సేకరణ అనంతరం, ప్రమాద ఘటనపై అనుమానాలు కలగడంతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. మంగళవారం రోజు (2025 డిసెంబర్ 02) ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుంచి హత్య కుట్ర వీడియో ఉన్న మొబైల్ ఫోన్, ఇన్సూరెన్స్ పాలసీలు, బ్యాంకు పాస్ బుక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏ.సి.పి విజయ కుమార్ ఆద్వర్యంలో, ఇన్స్ పెక్టర్ ప్రదీప్ కుమార్, ఎస్.ఐ. రాజు , సిబ్బంది ఈ కేసును ఛేదించడంలో కృషి చేశారు. వీరిని కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు. నిందితులపై సంబంధిత సెక్షన్లలో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించామని, మరిన్ని సాంకేతిక ఆధారాల కోసం దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**- కలెక్టర్ బి. సత్యప్రసాద్**

రాయికల్ డిసెంబర్2(జనంసాక్షి):జగిత్యాల జిల్లాలో 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 2 తో ముగియనున్న నేపథ్యంలో రాయికల్ మండలం వడ్డె లింగపూర్, కొత్తపేట మరియు అల్లీపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లోని నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల పత్రాలు ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు.నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. డిసెంబర్ 3 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. రెండవ విడతలో 7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276వార్డుల్లో డిసెంబర్ 14 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.





# టిటిడి సేవలను మరింత సమర్ధవంతంగా అందించాలి..

## టిటిడి ఆహ్వానంతో డాక్టర్ ఎస్.ఎల్.ఎన్.టి శ్రీనివాస్ ప్రత్యేక శిక్షణ..

**చిగురుమామిడి డిసెంబరు 02 (జనంసాక్షి):**

తిరుమల,తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలలో భాగంగా డాక్టర్ ఎస్.ఎల్.ఎన్.టి. శ్రీనివాస్ ను టిటిడి ఉద్యోగులు,గ్రూప్ సూపర్వైజర్లు,శ్రీవారి సేవకులకు "ఆపరేషన్స్, సర్వీసెస్,ఆపరేషనల్ స్కిల్స్" పై బోధన చేయుటకు (2డిసెంబర్ 2025 టూ 4 ఫిబ్రవరి 2026) 20బ్యాచులకు పైగా శిక్షణ,అందులో భాగముగా 3వేల మందికిపైగా పాల్గొననున్నారు.సేవా ప్రాంగణాలలో క్రమశిక్షణ,సేవాభావం,భక్తుల నిర్వహణ,కమ్యూనికేషన్, సమన్వయం,ప్రవర్తనా నియమాలు,టీమ్ వర్క్ కార్యనిర్వహణ పట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ శిక్షణలో ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ అవకాశాన్ని దక్కించినందుకు డాక్టర్ శ్రీనివాస్ భగవంతుడు శ్రీవేంకటేశ్వర స్వామివారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రత్యేకంగా టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ (ఐఏఎస్) ఈ గౌరవం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా టిటిడి అందించే సేవలను మరింత సమర్ధవంతముగా తీర్చిదిద్దడం,సేవకుల సేవాభావాన్ని,నైపుణ్యాలను మెరుగు పరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు.భవిష్యత్తులో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమాలను టీటీడీ,ఐఐఎం, అహ్మదాబాద్,ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్లానింగ్ బోర్డు సంయుక్తముగా నిర్వహిస్తున్నారు.అనంతరం ఐఏఎస్ వెంకయ్య చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని రాబోయే రోజుల్లో శ్రీవారి సేవకుల వ్యవస్థను మరింత భలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాలు చేపట్టి,శ్రీవారి భక్తులకు అందించే సేవలు మెరుగుపరచాలని టీటీడీ ఆలోచన అని చెప్పారు.ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాముల నుంచి శ్రీవారి సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంతర్గత ఉద్యోగులకు పరీక్షలు



**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 02 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో సర్వే విభాగంలో ఖాళీగా పోస్టులకు అంతర్గత ఉద్యోగులకు మంగళవారం పరీక్షలు నిర్వహించారు. అర్హత గలిగిన 8మంది ఉద్యోగులకు ఆర్జీ-2 ఏరియా ఏంవీటీసీనందు అసిస్టెంట్ చైన్‌మెన్, చైన్‌మెన్, హెడ్‌చైన్‌మెన్ పోస్టులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఏరియా ఎస్వోటుజీఎం మాలోత్ రాముడు హాజరై పరీక్షలను ప్రారంభించి మాట్లాడారు. పరీక్షలను ఏలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (సర్వే) ఉజ్వల్ బందోఫాధ్యాయ,, సర్వే ఆఫీసర్ రవిందర్ ఎంవీటీసీ మేనేజర్ సురేష్ బాబు, డీవైపీఎం ఎన్. వంశీధర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీప్ మహ్మద్ జూనియర్ ఇన్స్‌పెక్టర్ వి. రాజయ్య , షిఫ్ట్ జమేదార్ రాంచంద్రం, ఇంటలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న

## గంగం స్వరూప మహేష్



**రుద్రంగి డిసెంబర్ 2 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం స్థానిక గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి, మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. రుద్రంగి గ్రామంలోని ఓ టీ స్టాల్ లో ప్రచారం నిర్వహించారు.అనంతరం స్వరూప మహేష్ మాట్లా డుతూ... గత ప్రభుత్వ హయాంలో ఎంపీపీగా రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, ఒక్కసారి అవకాశం ఇస్తే రుద్రంగి గ్రామ సర్పంచ్ గా రుద్రంగి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రశ్నించే గొంతును గెలిపిస్తే రుద్రంగి అభివృద్ధి చెందుతుం దన్నారు. కార్యక్రమంలో స్థానిక సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం పాటు టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీలో

## ముందుండాలి : డీఈఓ జి.శారద

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక ఎన్‌టిపిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను జిల్లా విద్యా ధికారి జి.శారద ప్రారంబి,ంచారు.ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకత, సైన్స్ ఆవిష్కరణలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు స్వావలంబన కోసం,లక్ష్యాలు సాధించాలని, టెక్నా లజీలో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడామిక్ అధికారి డాక్టర్ పీఎం షేక్, జిల్లా సైన్సు అధికారి వి. హనుమంతు,జిల్లా విద్యాధికారి కార్యాలయ సెక్టోరియల్ ఆఫీసర్స్ కవిత,మల్లేష్, అజీమ్, రామగుండం మండల విద్యాధి కారి మల్లేశం,హెచ్ఎం రాంరెడ్డి, స్వర్ణలత, ఆగయ్య, కొమురయ్య, లక్ష్మీ, విజయకుమార్,పాల్గొన్నారు.



## రైతులు ఉద్యానవన పంటలను సాగు చెయ్యాలి



**ఉమ్మడి మేడిపల్లి,డిసెంబర్ 2 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి శ్యాం ప్రసాద్ భీమారం మండ లంలోని లింగంపేట, దేశాయిపేట, గోవిందారం గ్రామాల్లోని కూరగాయ క్షేత్రాలను పరిశీలించడం జరిగింది.ఈ సమయంలో కూరగాయ తోటలకు ఆశించే వివిధ రకాల చీడ పీడల గురించి వాటి నివారణకు చేపట్టే చర్యల గురించి రైతులకు వివరించారు. రైతులు ఒకేసారి విత్తుకోకుండా 2 లేదా 3 దఫలుగా నాటు కుంటే మార్కెట్లో మంచి రేటు లాభాలు పొందవచ్చని సూచిం చారు. ప్రస్తుతం మిరపలో పై ముడత, కింది ముడత ఉందని, పైముడత తామర పురుగుల వల్ల వస్తుందని, నివారణకు ఎసిపేట్ 1.5 గ్రామ్ లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి. లి. లేదా ఫిప్రోనిల్ 2 మి. లి. ఒక లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలని, కింది ముడత నల్లి పురుగుల వల్ల వ్యాపిస్తుందని నివారణకు డైఫెంతురాన్ లేదా ప్రొపెర్ గైట్ స్ప్రే చేయాలని సూచించారు ,రసం పీల్చు పురుగుల నివారణకు తోటలో పసు పు, నీలి రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలని ,టమాట ,వంగ తోటల్లో కాయ తొలుచు పురుగు నివారణకు కొరాజెన్ 0.5మి. లి. ఒక లీటర్ నీటికి కల్పి స్ప్రే చేయాలి. లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలనిరైతులకుక్షేత్రస్థాయిలోతెలియజేశారు.

# నేడే పంచాయితీ నామినేషన్



**ముస్తాబాద్ డిసెంబర్ 03( జనం సాక్షి)** మూడో విడత పంచా యతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు ముస్తాబాద్ మండల లము లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపీడీఓ లచ్చాలు తెలిపారు. ముస్తాబాద్ మండల వ్యాప్తంగా సర్పంచ్, వార్డు సభ్యుల నుండి నామినేషన్ల స్వీకరణకు 6 కేంద్రాలు సిద్దం చేశామని అన్నారు. ఆయా పంచాయితీ కార్యాలయాల్లో అభ్యర్థు ల నుండి నామినేషన్ స్వీకరిస్తామని తెలిపారు. ఇందుకు అవస రమైన అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.5వ తేదీ వరకు నామి నేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ఇందుకు అవ సరమైన అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.బుధవారం ఉదయం 10.30 నిమిషాలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అవుతుం దని,సాయంత్రం 5గంటలకు పూర్తి అవుతుంది అని తెలిపారు. అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే స్వీకరణ కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు. నామినేషన కేంద్రాలకు 100మీటర్ల దూరంలో వాహనాలను నిలపాలని, సూచించారు .నామినేషన్ కేంద్రం వద్ద వంద మీటర్ల పాటు నిషేధాజ్ఞలు అమలవుతా య న్నారు. నామినేషన్ ప్రక్రియ నాటి నుంచి45రోజుల లోపు అభ్య ర్థులుఎన్నికలఖర్చులవివరాలుసమర్పించాల్సిఉంటుందన్నారు

# డాక్టర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీకి 27న చివరి తేదీ

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం బీఏ., బీ.కాం., బీఎస్సీ విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టర్, ద్వితీయ సంవత్స రం విద్యార్థులకు తృతీయ సెమిస్టర్, తృతీయ సంవత్సరం విద్యార్థులకు 5వ సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించడానికి ఈ నెల 27న చివరి తేదీ అని కో-ఆర్డినేటర్ జి.సుబ్బారావు, ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా తెలిపారు.ఒక్కొక్క సబ్జెక్ట్‌కు రూ.150 చొప్పున, బీఎస్సీ, బీకాం (కంప్యూటర్ సైన్స్) విద్యార్థులకు అదనంగా ల్యాబ్ ఫీజు చెల్లించాలని సూచించారు. ఈ పరీక్షలు ఫిబ్రవరి 7వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జరుగుతాయని వారు పేర్కొన్నారు.ఈ ఫీజును టీఎస్ ఆన్‌లైన్, మీ-సేవా కేంద్రాలలో చెల్లించాలన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

## మంథని ఏడిఏ అంజని



**ముత్తారం డిసెంబర్ 02(జనంసాక్షి)** ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచడంతోపాటు నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని మంథని ఏడిఏ అంజని అన్నారు. ముత్తారం మండల కేంద్రలోని రైతు వేదిక కార్యాలయంలో మంగళవారంధాన్యం కొనుగోళ్లపై మండల వ్యవసాయ,ఐకేపి,పిఏసిఎస్ శాఖల అధికారులతోపాటు కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు రాకుండా ధాన్యాన్ని కొనుగోళ్లు చేపట్టాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే చెల్లింపులు జరిగేలా పూర్తిచేయాలన్నారు.మండలంలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల నుండి ఇప్పటివరకు ఎన్ని టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందో కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధ్యానంను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో డేటా నమోదు చేయాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనూష,ఐకేపి ఏపిఎం స్వరూప రాణి,ఏఈఓలు శ్రీలేఖ, హారిక,సౌమ్య శ్రీ,సీసీలు మెట్టు తిరుపతి, రాధిక,కవిత,తోపాటు పిఏసిఎస్ సిబ్బంది మొగిలి శ్రీనివాస్,రాము,మల్లేష్,శివ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అభ్యర్థి గండి నారాయణ ను ఆశీర్వదించండి



**రుద్రంగి డిసెంబర్ 2 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం స్థానిక ఎన్నికల సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గండి నారాయణను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని, కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలంలో రుద్రంగిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, రుద్రంగి ప్రజల చిరకాల కోరిక అయిన ప్రభుత్వ దావకాన తోపాటు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని,రానున్న కాలంలో మరింత అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రస్తుతం జరుగుతున్న లోకల్ బాడీ ఎన్నికల్లో సర్పంచ్ గా గండి నారాయణను గెలిపించాలని, అదేవిధంగా గ్రామంలోని 16 వార్డులలో కాంగ్రెస్ బలపరిచిన వార్డు మెంబర్లను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# మహాపడిపూజకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన వసంత



**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 02 (జనంసాక్షి) :** పట్టణములో ఘనంగా అత్యంత వైభవ ంగా నేడు నిర్వహించే మహాపడి పూజకు రామగుండం శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆయన సతీమణీ మనాలీఠాగూర్‌లు ఆహ్వానించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను సంతోషిమాత ఆలయ నిర్మాణ కర్తలు గండి వసంతలక్ష్మీసదానందంలు కలిసి మహాపడి పూజలో పాల్గొనాలని ఆహ్వానించడం జరిగిందన ్నారు. ఈ పడిపూజ చంద్రమౌళివెంకటేష్ గురుస్వామిచే నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. నేడు సాయంత్రం 6గంటలకు షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో జరిగే పడిపూజకు ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలని కోరడం జరిగిందన్నారు. ఆనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. శాసన సభ్యుడిని కలిసిన వారిలో స్వాములు బద్రి దేవేందర్, అమ్మ రాజులు తదితరులు ఉన్నారు.